ప్రచురణార్హమైన

# భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము

## సివిల్ అప్పీలేట్ అధికార పరిధి

## సివిల్ అప్పీల్ నంబర్లు 1167-1170/2023

**ఎస్.మురళి సుందరమ్** ...అప్పీలుదారుడు

**వర్సెస్**

**జోతీభాయ్ కన్నన్ మరియు ఇతరులు** ...ప్రతివాదులు

**తీర్పు**

**ఏం. ఆర్.షా, న్యాయమూర్తి**

1. రివ్యూ అప్లికేషన్ (ఎం.డి) సంఖ్య 21/2017 మరియు రిట్ పిటిషన్ (ఎం.డి) నెం.14847/2017, రిట్ పిటిషన్ (ఏం.డి) నెం.16256/2017 లో తేదీ 29-06-2021 నాడు మద్రాసు ఉన్నత న్యాయస్థానం వారి మధురై ధర్మాసనము జారీ చేసిన ఆక్షేపిత తీర్పును బట్టియూ , మరియు కంటెమ్ప్ట్ పిటిషన్ (ఎం.డి) నెం.1109/2017 లో ఉన్నత న్యాయస్థానము తన రివ్యూ పరిధిని ఉపయోగించి , రివ్యూ అప్లికేషన్ నెం.21/2017ను ఆమోదించి , రిట్ పిటిషన్ (ఎం.డి) నెం.8606/2010 లో జారీ చేసిన ఉత్తర్వును తేదీ 3-3-2017 నాడు కొట్టివేయుటనుబట్టి బాధపడి, అసంతృప్తి చెందిన రిట్ పిటిషన్ (ఏం.డి) నెం.8606/2010 లోని పిటిషనర్ ప్రస్తుత అప్పీళ్లు దాఖలు చేసెను.

2. ప్రస్తుత అప్పీళ్లలో గల విషయము అతి చిన్నపరిధిలో కలిసి వున్నది.

2.1 న్యూ టిఎస్ నెం. 43 , వార్డ్ 42 , బ్లాక్ ఏ.జి.15 , ఇండియన్ బ్యాంక్ కాలనీ , సిమ్ కో మీటర్ రోడ్డు, తిరుచిరాపల్లి తాలూకా మరియు జిల్లా లోనికి పోవు కాలిబాటకు సంబంధించి , తేదీ 17-7-2008 నాడు తిరుచిరాపల్లి సిటీ మునిసిపల్ కార్పొరేషన్ వారు జారీ సేసిన ఉత్తర్వువలన బాధపడి, అసంతృప్తి చెందిన అప్పీలుదారుడు రిట్ పిటిషన్ (ఎండి) నెం.8606/2010 ని ఉన్నత న్యాయస్థానములో దాఖలు చేసెను. ఈ కేసులోని ప్రతివాదులు- హైకోర్టులో రివ్యూ పిటిషనర్లు సర్వే డిపార్ట్మెంట్ నివేదిక మరియు సర్వే నివేదికలో ఇచ్చిన కొలతలపై చాలా ఎక్కువగా ఆధారపడిరి.

అయిననూ, ఉన్నత న్యాయస్థానం సర్వే నివేదికను త్రోసిపుచ్చి , ఇతర రెండు నివేదికలపై ఆధారపడుటకు నిర్ణయించుకొనెను. ఫలితముగా తేదీ 3-3-2017నాడు సమగ్రమైన తీర్పు ద్వారా రిట్ పిటిషన్లను ఆమోదించెను.

2.2 తదనంతరం , దీనిలో పాల్గొనిన ప్రతివాదులు-రివ్యూ అప్పీలుదారులు రిట్ పిటిషన్ (ఎం డి) నెం.8606/2010 లో ప్రస్తుత రివ్యూ అప్లికేషన్ (ఎండి) నెం.21/2017 ను సివిల్ ప్రొసీజర్ కోడ్ , 1908 (ఇకమీదట సిపిసిగా సూచించబడును) లోని ఆర్డర్ 47 , రూల్ 1 క్రింద దాఖలు చేసెను. ఒక ఎస్. ఎం.గజేంద్రన్ మిగతవాటితోపాటు రిట్ పిటిషన్ (ఎం.డి) నెం.14847/2017 మరియు రిట్ పిటిషన్ (ఎం.డి) నెం.16256/2017 ను దాఖలు చేస్తూ , తేదీ 3-7-2017 నాటి ఉత్తర్వు సంబంధిత విచారణలోని Na.Ka. నెం.5293/A4/2017, Na.Ka.నెం.10048/2016/F1 లో జారీ చేసిన తేదీ 9-6-2017 నాటి ఉత్తర్వును సవాలు చేసెను మరియు కార్పొరేషన్ కు అనుకూలముగా ఇచ్చిన రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్మెంట్ ను ప్రతివాదులు అనుమతించి , రిజిస్ట్రేషన్ కార్పొరేషన్ ద్వారా ఏడు పబ్లిక్ రోడ్లు వేయుటలో తోడ్పడుటకు ఆదేశాలిమ్మని కోరెను. ఉన్నత న్యాయస్థానం తన ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు ద్వారా రివ్యూ పిటిషన్ (ఎం డి) సంఖ్య 21/2017 ను ఆమోదించి , తేదీ 3-3-2017 నాడు రిట్ పిటిషన్ నెం.8606/2010 లో ఇచ్చిన ఉత్తర్వును కొట్టివేసెను. ఫలితంగా, ఎస్. ఎం.గజేంద్రన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ నెంబర్లు 14847/2017 మరియు 16256/2017 ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసెను. పర్యవసానముగా ఉన్నత న్యాయస్థానము కంటెమ్ప్ట్ పిటిషన్ సంఖ్య 1109/2017 ను కూడా కొట్టివేసెను. ఉన్నత న్యాయస్థానము జారీ చేసిన ఆక్షేపిత ఉమ్మడి తీర్పు మరియు ఉత్తర్వు మరియు ముఖ్యముగా రివ్యూ అప్లికేషన్ ను ఆమోదించుటయే ప్రస్తుత అప్పీళ్లలోని విషయము.

2.3 శ్రీ వి.ప్రభాకర్ అప్పీలుదారుడు అసలు రిట్ పిటిషనర్ తరపున గట్టిగా వాదిస్తూ , కేసులోని వాస్తవాలు మరియు పరిస్థితుల దృష్ట్యా రివ్యూ అప్లికేషన్ ను ఉన్నత న్యాయస్థానము ఆమోదించుట లోనూ, మరియు తేదీ 3-3-2017 నాడు రిట్ పిటిషన్ నెం.8606/2010 లోని తీర్పు మరియు ఉత్తర్వును కొట్టివేయుటలో స్థూలమైన తప్పులని చేసినదని పేర్కొనెను.

2.4 అప్పీలుదారు తరపు న్యాయవాది తన వాదనను కొనసాగించుచూ , ఉన్నత న్యాయస్థానమందు రివ్యూ అప్లికేషన్ ను నిర్ణయించుటలో తన పరిధిని దాటి , రివ్యూ అప్లికేషన్ ను ఆమోదిస్తూ , మూలమైన రిట్ పిటిషన్ రద్దు చేసి, కొట్టివేసెనని పేర్కొనెను.

2.5 అప్పీలుదారు తరపు న్యాయవాది ఇంకనూ ఇట్లు వాదించెను. రివ్యూ అప్లికేషన్ ను ఆమోదించుటలో ఉన్నత న్యాయస్థానము తన పరిధిని దాటి రివ్యూ అప్లికేషన్ ను నిర్ణయించెననియు , ఆ విధముగా తన పరిధిలో లేని అధికారమును వినియోగించెను.

2.6 అప్పీలుదారు తరపు న్యాయవాది తన వాదనకు కొనసాగింపుగా ఈ విధముగా తెలిపెను. రిట్ పిటిషన్ నెం.8606/2010 లోని తేదీ 3-3-2017 నాడు ఉన్నత న్యాయస్థానము జారీ చేసిన తీర్పు మరియు ఉత్తర్వుకు వ్యతిరేకముగా అప్పీలేట్ పరిధిని, అదేదో రివ్యూ పరిధివలె, వినియోగించేను. కానీ అది పూర్తిగా అనుమతించరానిది. పెర్రీ కన్ సాగ్రా వర్సెస్ స్మృతి మదన్ కన్ సాగ్రా (2019) 20 SCC 753 మరియు శాంతి కండక్టర్స్ (పి) లిమిటెడ్ వర్సెస్ అస్సాం ఎస్ ఈ బి (2020) 2 ఎస్ సి సి 677 కేసులలోని తీర్పులపై ఆధారపడెను.

2.7 ఇంకనూ అప్పీలుదారు తరపు న్యాయవాది ఈ విధముగా మనవి చేసెను. ఉన్నత న్యాయస్థానము వారు ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వులో గమనించిన రీతిగా , రిట్ పిటిషన్ నెం.8606/2010 లో తేదీ 3-3-2017 నాడు జారీ చేసిన తీర్పు మరియు ఉత్తర్వు తప్పుగా అనుకొనిరి. ఏమైననూ, తప్పుడు ఉత్తర్వు రివ్యూ చేయుటకు అంశముగా వుండనేరదు మరియు దానిని రివ్యూ పరిధి క్రింద అధికారమునుపయోగించి కొట్టివేయవీలులేదు. ప్రస్తుత కేసులో దాఖలు చేసిన రివ్యూ అప్లికేషన్ లోని అన్ని కారణములు మరియు రివ్యూ అప్లికేషన్ ను అనుమతించుటకుగల అన్ని కారణములు, రిట్ పిటిషన్ ను తీర్మానించునపునపుడు ఉన్నత న్యాయస్థానం పరిశీలన చేసినది , కాబట్టి బాహ్యముగా రికార్డుపరంగా ఎటువంటి పొరపాటు కానరాదు మరియు రివ్యూ పరిధిలోని అధికారమునుపయోగించుటలోకూడ సరిదిద్దగల పొరపాటు కనిపించదని మనవిచేసెను.

3. ఈ కేసులోని ప్రతివాదులు-స్వతహాగా రివ్యూ అప్పీలుదార్ల తరపున న్యాయవాది కుమారి హరిప్రియ పద్మనాభన్ ప్రస్తుత అప్పీళ్లను తీవ్రముగా విభేదించెను. రివ్యూ అప్పీలుదారుల తరపున వాదిస్తూ, ఉన్నత న్యాయస్థానము రిట్ పిటిషన్ నెం.8806/2010 ను నిర్ణయించునపుడు పొరపాటుగా సర్వే నివేదికను త్రోసిపుచ్చి , ప్రైవేట్ నివేదికలపై ఆధారపడెనని తెలిపెను. ఆ రీతిగా స్వతహాగాగల రిట్ పిటిషనర్ మరియు ఎస్. ఎం.గజేంద్రన్ నకిలీ నివేదికలపై/డాక్యుమెంట్లపై ఆధారపడి మోసము చేసిరనియు కాబట్టి భారత రాజ్యాంగములోని ఆర్టికిల్ 136 కింద ఈ కోర్టు అధికారమును వినియోగించదని తెలిపెను. ఉన్నత న్యాయస్థానము తేదీ 3-3-2017 నాడు రిట్ పిటిషన్ నెం.8606/2010 లో జారీ చేసిన మునుపటి ఉత్తర్వులో తప్పు కనుగొనినందున

తేది 3-3-2017 నాడు జారీ చేసిన తీర్పు మరియు ఉత్తర్వును కొట్టివేయుట సమర్ధనీయమని మనవి చేసెను.

పై వాదనలనుబట్టి , ప్రస్తుత అప్పీళ్లను కొట్టివేయవలసినదిగా మనవి చేసెను.

4. మేము ఇరువైపుల న్యాయవాదుల సమగ్రమైన వాదనలు విన్నాము.

5. ముందుగా , ఉన్నత న్యాయస్థానము తన ఆక్షేపిత తీర్పు ద్వారా సిపిసి లోని ఆర్డర్ 47 , రూల్ 1 కింద దాఖలు చేసిన రివ్యూ అప్లికేషన్ ను ఆమోదించి , రిట్ పిటిషన్ నెం.8606/2010 లో తేదీ 3-3-2017 నాడు జారీ కాబడిన తీర్పు మరియు ఉత్తర్వును కొట్టివేసెనను సంగతిని గమనించుట అవసరము. రివ్యూ అప్లికేషన్ ను ఆమోదించుచూ , రిట్ పిటిషన్ నెం.8606/2010 లో తేదీ 03-03-2017 నాడు జారీ కాబడిన మునుపటి తీర్పులో దోషమున్నదని ఉన్నత న్యాయస్థానము పరిశీలించినది. కాబట్టి, కేసులోని వాస్తవాలు, పరిస్థితుల దృష్ట్యా, సిపిసిలోని ఆర్డర్ 47, రూల్ 1 కింద దాఖలు చేసిన రివ్యూ అప్లికేషన్ ను ఆమోదించుచూ , సహేతుకమైన తీర్పు మరియు ఉత్తర్వును కొట్టివేయుటలో ఉన్నత న్యాయస్థానము సమర్ధించబడునా అను ప్రశ్నను పరిశీలించతగును.

---

5.1 పైన చెప్పబడిన అంశమును పరిశీలించినప్పుడు సిపిసి లోని ఆర్డర్ 47 , రూల్ 1 మరియు సెక్షన్ 114 పై ఈ కోర్టు వారు జారీ చేసిన రెండు తీర్పులను సూచించుట అవసరమా ? పెర్రీ కన్ సాగ్రా (పైన పేర్కొన్న) కేసులో , సిపిసి లోని ఆర్డర్ 47 , రూల్ 1 సెక్షన్ 114 తో సహా దాఖలైన అప్లికేషన్ గూర్చి రివ్యూ పరిధియొక్క అధికారమును అమలు చేయునపుడు రివ్యూ కోర్టు తన ఉత్తర్వుపై వేసిన అప్పీలును పరిశీలించదని ఈ కోర్టు గమనించెను. కేసు విషయమును తిరిగి వినుట చట్టములో అనుమతించబడదని గమనించబడెను. రివ్యూ అన్నది అప్పీల్ గా రూపము దాల్చదని గమనించబడెను. రివ్యూ అధికారమును ఒక తప్పును సరిదిద్దుటకేమాత్రమే ఉపయోగించాలి తప్ప , అభిప్రాయమునకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించకూడదని గమనించబడెను. అటువంటి అధికారములు శాసనముకు సంబంధించిన అధికార పరిధిలోనే ఉపయోగించబడవలెను. ఇది పూర్తిగా సమర్ధనీయముకాదనియూ , అట్టి విభేదము అంతిమముగా నిర్ణయించబడుటకు తీర్పును తిరిగి వ్రాసే పద్ధతిని ప్రదర్శించునని గమనించబడెను. సిపిసిలోని ఆర్డర్ 47 , రూల్ 1 కింద రివ్యూ పరిధికి సంబంధించిన అధికారములు మరియు సూత్రములను అమలు చేయుటకు అనేకానేక తీర్పులను పరిశీలించిన తదుపరి ఈ కోర్టు ఈ క్రింది విధముగా పొందుపర్చెను.

(i) రివ్యూ ప్రొసీడింగ్ అప్పీలు వుండదు. ఖచ్చితముగా సిపిసిలోని ఆర్డర్ 47 , రూల్ 1 యొక్క పరిధి మరియు అవధిలోనే ఇమిడివుండును.

(ii) రికార్డులోని వాస్తవ సంగతిలో ఏదో తప్పు జరిగినదని గమనించినపుడు రివ్యూయొక్క అధికారమునుయోగించవచ్చును.

(iii) తీర్పు యోగ్యతాపరంగా తప్పుగానున్నదనే కారణముతో రివ్యూ అధికారమును ఉపయోగించరాదు.

(iv) ఏదైనా తగిన కారణమున్నపుడు అనగా వాస్తవము లేక చట్టముగూర్చి ఒక తప్పుడు భావమును చొప్పించుటకు అది విశాలముగా వున్నపుడు రివ్యూ అధికారమును ఉపయోగించవచ్చును.

(v) రివ్యూ కొరకు అప్లికేషన్ వేయుటకు , 'ఒక మనిషికి నష్టం కలిగించాలనే ఉద్దేశంతో కోర్టు వ్యవహరించదు' అను సిద్ధాంతమును అన్వయించుకోవలెను.

5.2 హేతుబద్ధమైన విధానముతోనే ఒక తప్పు కనిపెట్టుట అవసరమైతే , అది రికార్డుపరంగా తప్పుగా అస్సలు చెప్పబడదని అట్టి తీర్పులో గమనించబడెను.

5.3 సిపిసి లోని ఆర్డర్ 47 , రూల్ 1 సిపిసి మరియు సెక్షన్ 114 కింద రివ్యూ పరిధి పరిమితి గలదనీ మరియు రివ్యూ ముసుగులో పిటిషనర్ ఇంతకుముందే చెప్పబడి , తీర్మానించిన అంశముల గూర్చి కల్లోలము కలిగించి, మరలా వాదనలు చేయుటకు అనుమతించబడదని శాంతి కండక్టర్స్ (పి) లిమిటెడ్ (పైన పేర్కొనబడిన) కేసులో పరిశీలించి తీర్మానించిరి. ఒక తప్పు స్వంతముగా విశదపర్చనిది, హేతుబద్ధమైన విధానములో కనిపెట్టినచో రికార్డుపరంగా అస్సలు తప్పుగా పరిగణించబడదు మరియు సిపీసీ లోని ఆర్డర్ 47 , రూల్ 1 క్రింద రివ్యూ అధికారమును ఉపయోగించుట సమర్ధనీయము కాదని గమనించబడెను.

5.3 ఈ కోర్టువారు పైనగల రెండు తీర్పులలో పొందుపర్చిన చట్టమును ప్రస్తుత కేసులోని వాస్తవములకు వర్తింపచేసినపుడు , రివ్యూ అప్లికేషన్ ను ఆమోదించుచూ , రిట్ పిటిషన్ నెం.8606/2010 లో తేదీ 3-3-2017 నాడు జారీకాబడిన తీర్పు మరియు ఉత్తర్వును కొట్టివేయుటలో ఉన్నత న్యాయస్థానము తన పరిధిని దాటి వెళ్ళి , సిపిసిలోని ఆర్డర్ 47 , రూల్ 1

మరియు సెక్షన్ 114 కింద రివ్యూ పరిధిని , ఏదైతే తన పరిధిలోలేని అధికారమును ఉపయోగించెనని మా అభిప్రాయము. ఉన్నత న్యాయస్థానము వారు చెప్పిన కారణము ప్రకారము , రిట్ పిటిషన్ నెం.8606/2010 లో జారీ కాబడిన తీర్పు మరియు ఉత్తర్వు దోషభరితమైనది. ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు జారీ చేయునపుడు , తేదీ 12-12-2007 నాటి సర్వే నివేదికను ఉన్నత న్యాయస్థానము ఇంతకుముందే మూలమైన రిట్ పిటిషన్ ను తీర్మానించుటలో త్రోసిపుచ్చి పరిగణనలోనికి తీసుకోలేదు. ఒకసారి తేదీ 12-12-2007 నాటి సర్వే నివేదికను మూలమైన రిట్ పిటిషన్ ను తీర్మానించుటకు ఉన్నత న్యాయస్థానం పరిగణించినది , తదనంతరము మరలా దానినే రివ్యూ అప్లికేషన్ ను నిర్ణయించుటకు ఉన్నత న్యాయస్థానము పరిశీలించకుండా వుండవలసినది.

5.4 ఉన్నత న్యాయస్థానము జారీ చేసిన ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు ద్వారా విశదమైన విషయమేమిటంటే, ఉన్నత న్యాయస్థానము అప్పీలేట్ పరిధినుపయోగించుచున్నట్లుగా తేదీ 3-3-2017 నాడు రిట్ పిటిషన్ (ఎండి) నెం.8606/2010 లోని తీర్పు మరియు ఉత్తర్వుకు వ్యతిరేకముగా రివ్యూ అప్లికేషన్ ను తీర్మానించెను. కానీ , సిపిసి లోని ఆర్డర్ 47 , రూల్ 1 మరియు సెక్షన్ 114 కింద రివ్యూ అప్లికేషన్ ను పరిగణించునపుడు అది ఎంతమాత్రము అనుమతించతగదు.

5.5 రివ్యూ అప్లికేషన్ ను ఆమోదించుచూ ఉన్నత న్యాయస్థానము జారీ చేసిన తీర్పు మరియు ఉత్తర్వునుబట్టి, పేరా 33 లో ఈ క్రింది విధముగా పరిశీలన చేసిరి.

> "33. పైన తెల్పిన శాసనిక సూత్రములు గుర్తుంచుకొని రివ్యూ అప్లికేషన్ ను ఈ కోర్టు పరిగణించెను. రిట్ పిటిషన్ లో కోరుకున్న మనవిని పరిగణించేటపుడు రికార్డులో అందుబాటులో గల ఒక సర్వే నివేదికను ప్రక్కకు త్రోసి , అనధికారంగా మార్చివేసిన ఆఫీసు రికార్డును తీసుకొనుట గూర్చి రిట్ కోర్టు దృష్టి పెట్టాలి. ఇది తప్పునకు దారి తీసెనని ఉత్తర్వు ముఖానే విదితమగుచున్నది. దానపట్టా ఒక లిఖిత పత్రమనే సంగతి గమనించకుండానే ఎస్.ఎం.గజేంద్రన్ దానపట్టా వ్రాయించెను. కానీ , అది ఏకపక్షముగా వ్రాయించినందున ప్రతివాది కార్పొరేషన్ దానిని అంగీకరించలేదు. మరియు అది చెల్లదగిన దానము కాదు. చాలా పెద్ద కారణమును చూపనవసరము లేకుండా రిట్ పిటిషన్ లో ఉత్తర్వును జారీ చేసినందుకు ఈ వాస్తవములు బయటికి వచ్చెను. కాబట్టి మా రివ్యూ పరిధిలో అధికారాలను ఉపయోగించుట న్యాయసమ్మతమైనదని మేము పూర్తిగా తృప్తి చెందితిమి. పైన తెల్పిన

కారణముల వలన రిట్ పిటిషన్ లో జారీ చేసిన ఉత్తర్వులో దోషం రికార్డులలోని వాస్తవాలలో విదితమైనదనీ, అది తప్పనిసరిగా రివ్యూ పరిధి ఉపయోగించుటకు వీలు కల్పించెను."

5.6 ఉన్నత న్యాయస్థానం రివ్యూ అప్లికేషన్ ను , రిట్ పిటిషన్ నెం. 8606/2010 లో ఉన్నత న్యాయస్థానము జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా నిర్ణయించుచున్నట్లుగా పైన తెల్పిన విషయము ద్వారా తెలియుచున్నది. పైన తెల్పిన విధముగా గమనిస్తే , రివ్యూ అప్లికేషన్ ను నిర్ణయించునపుడు అది అస్సలు అనుమతించబడదు , అసలు తీర్పును రివ్యూ చేయకోరుటయే దోషభరితమైనది. సిపిసి లోని ఆర్డర్ 47 , రూల్ 1 కింద అధికారమునుపయోగించి మరలా అదే కారణముతో రివ్యూ చేయుటకు వీలులేదు. ఒక దోషభరితమైన ఉత్తర్వును ఒక ఉన్నత ఫోరం లో అప్పీలుగా దాఖలు చేయవచ్చును. కానీ, సిపిసిలోని ఆర్డర్ 47, రూల్ 1 కింద రివ్యూ అంశముగా దాఖలు చేయబడదు.

6. పైన తెలిపిన కారణాల దృష్ట్యా మరియు సిపిసిలోని ఆర్డర్ 47 , రూల్ 1 మరియు సెక్షన్ 114 పై ఈ కోర్టు నిర్దేశించిన శాసనమును వర్తింపచేస్తున్నాము. ప్రస్తుత కేసులో రివ్యూ అప్లికేషన్ను ఆమోదిస్తూ, ఉన్నత న్యాయస్థానం తన అధికార పరిధిని దాటివెళ్లి , సిపిసిలోని ఆర్డర్ 47 , రూల్ 1 మరియు సెక్షన్ 114 కిందగల అధికారములను , అట్టివి తన పరిధిలో లేకున్ననూ , వినియోగించెను. కాబట్టి, ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వుద్వారా రివ్యూ అప్లికేషన్ను ఆమోదిస్తూ , రిట్ పిటిషన్ నెం.8606/2010 లో తేదీ 3-3-2007 నాడు జారీ చేసిన ఉత్తర్వును కొట్టివేయుట చెల్లదు. కావున అట్టిది రద్దు చేయుటకును కొట్టివేయుటకును తగినది.

6.1 ఉన్నత న్యాయస్థానము తేదీ 3-3-2017 నాడు రిట్ పిటిషన్ నెం.8606/2010 లో జారీ చేసిన ఉత్తర్వును కొట్టివేస్తూ , కంటెమ్ప్ట్ పిటిషన్ ను కొట్టివేసెను మరియు రివ్యూ పిటిసన్ లోని ఉత్తర్వును కొట్టివేసెను. పర్యవసానముగా రిట్ పిటిషన్ నెం.8606/2010 లో తేదీ 3-3-2017 నాడు జారీ చేసిన ఉత్తర్వును పునరుద్ధరించెను. కంటెమ్ప్ట్ అప్పీల్ లో జారీ అయిన డిస్మిసల్ ఉత్తర్వు కొట్టివేయబడెను మరియు అట్టి కేసును చట్టబద్ధంగా మరియు కేసులోని యోగ్యతల ఆధారంగా , తాజాగా నిర్ణయించుటకు ఉన్నత న్యాయస్థానమునకు తిప్పిపంపబడెను.

6.2 అదే విధముగా రిట్ పిటిషన్ (ఎండి) నెం.14847/2017 మరియు రిట్ పిటిషన్ (ఎండి) నెం.16256/2017 లో జారీ చేసిన డిస్మిసల్ ఉత్తర్వులు రద్దు చేయబడి , కొట్టివేయబడెను మరియు

అట్టి రిట్ పిటిషన్ హై కోర్టుకు తిరిగి పంపబడవలెను. ఉన్నత న్యాయస్థానము చట్టరీత్యా , కేసులోని యోగ్యతల ప్రకారము తాజాగా నిర్ణయించవలెను.

7. పైన తెలిపిన కారణాల దృష్ట్యా రివ్యూ పిటిషన్ (ఎండి) నెం.21/2017 లో తేదీ 29-06-2021 నాడు జారీ చేసిన ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వునుబట్టి దాఖలైన సివిల్ అప్పీల్ ను ఆమోదిస్తూ, ఆక్షేపిత తీర్పును రద్దుచేస్తూ , కొట్టివేయుచున్నాము మరియు రిట్ పిటిషన్ (ఎం.డి) నెం.8606/2010 లో తేదీ 3-3-2017 నాడు జారీ చేసిన ఉత్తర్వు పునరుద్ధరించబడును. పర్యవసానముగా రిట్ పిటిషన్ (ఎండి) నెం.14847/2017 మరియు రిట్ పిటిషన్ (ఎండి) నెం.16256/2017 మరియు కొట్టివేయబడిన కంటెమ్ప్ట్ పిటిషన్ (ఎండి) నెం.1109/2017 బట్టి దాఖలైన మిగతా అప్పీళ్లు ఆమోదించబడెను మరియు అట్టి ఉత్తర్వులు రద్దు చేయబడి, కొట్టివేయబడెను మరియు రిట్ పిటిషన్ (ఎండి) నెం.14847/2017 మరియు రిట్ పిటిషన్ (ఎండి) నెం.16256/2017 మరియు కంటెమ్ప్ట్ పిటిషన్ నెం.1109/2017ను చట్టరీత్యా తాజాగా , కేసులోని యోగ్యతలననుసరించి తీర్మానము చేయుటకు త్రిప్పిపంపడమైనది. ఈ కోర్టు ఏ ఒక్క కక్షిదారుని పక్షముగా ఎటువంటి అభిప్రాయమును వెల్లడి చేయలేదు.

పైన తెలిపినంత మేర ప్రస్తుత అప్పీళ్లు ఆ ప్రకారము ఆమోదించబడెను. కేసులోని వాస్తవములు పరిస్థితుల దృష్ట్యా, ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

న్యాయమూర్తి

(ఎం.ఆర్.షా)

న్యాయమూర్తి

(సి.టి.రవి కుమార్)

న్యూ ఢిల్లీ

24-02-2023